RNI-TELTEL/2017/72695

20 అక్టోబర్ 2023

# శుభ తెలంగాణ

శుక్రవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :227

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

# టీఆర్ఎస్ కు సిలిండర్ గుర్తు..

## తెలంగాణ రాజ్య సమితికి సింబల్ కేటాయించిన ఈసీ




హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ రాజ్య సమితి(టీఆర్ఎస్)కు కేంద్ర ఎన్నికల సంఘం సిలిండర్ గుర్తును కేటాయించింది. ఖమ్మం, నల్లగొండ, కరీంనగర్, రంగారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన ఉద్యమకారులు కలిసి సిద్దిపేట జిల్లా పొన్నాలకు చెందిన తుపాకుల బాలరంగం ఈ పార్టీని రిజిస్టర్ చేసుకున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 119 సెగ్మెంట్లలో పోటీ చేస్తామని ఎన్నికల సంఘానికి ఈ పార్టీ దరఖాస్తు చేసుకున్నది. విజ్ఞప్తిని పరిశీలించిన ఈసీ పలు షరతులతో ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పార్టీ తరఫున బరిలో ఉండే అభ్యర్థులందరికీ గ్యాస్ సిలిండర్ గుర్తునే కేటాయించాలని ఆదేశించింది. ఎన్నికల నిబంధనల ప్రకారం కనీసం శాతం సీట్లలో సదరు పార్టీ పోటీ చేయాల్సి ఉంటుంది. లేని పక్షంలో సదరు పార్టీ పోటీ చేయని స్థానాల్లో ఆ గుర్తును ఇతరులకు కేటాయించవచ్చని కూడా ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొంది. గతంలో ఉన్న టీఆర్ఎస్ పార్టీ.. జాతీయ రాజకీయాల్లో బాగంగా బీఆర్ఎస్ పార్టీగా మారింది. ఆ తర్వాత తుపాకుల బాలరంగం నేతృత్వంలో పలు జిల్లాల ఉద్యమకారులు తెలంగాణ రాజ్య సమితి పార్టీని ఏర్పాటు చేసుకున్నారు.

**ఎవరీ బాలరంగం?**

తెలంగాణ రాజ్య సమితి వ్యవస్థాపకుడు తుపాకుల బాలరంగం స్వస్థలం సిద్దిపేట జిల్లా పొన్నాల. ఆయన 1983 నుంచి కేసీఆర్ తోనే ఉన్నారు. 1987, 1995లో పొన్నాల గ్రామ సర్పంచ్ గా పనిచేశారు. 2001లో సిద్దిపేట మండల తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షుడిగా ఉన్నారు. 2006లో సిద్దిపేట మండల జెడ్పీటీసీ సభ్యుడిగా, 2019 నుంచి 2021 వరకు ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా సేవలందించారు. తెలంగాణ రాజ్య సమితి పేరుతో ఈసీకి దరఖాస్తు చేసుకున్న బాలరంగం సికింద్రాబాద్ లోని ఓల్డ్ అల్వాల్ లో ఉన్న తన ఇంటి చిరునామాను పార్టీ కార్యాలయం అడ్రస్ గా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి భారత రాష్ట్ర సమితిగా మారిన నేపథ్యంలో ఏర్పాటైన టీఆర్ఎస్ పేరుతో పార్టీ ఏర్పాటు కావడం, దానికి సిలిండర్ గుర్తును కేటాయించడం ఆసక్తికరంగా మారింది.

### సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకుంటే..

## కేసీఆర్ కుటుంబం నాంపల్లి దర్గా దగ్గర అడుక్కునేది

తెలంగాణ ప్రజలను కేసీఆర్ నట్టేట ముంచారంటూ రేవంత్ మండిపాటు

సోనియా తెలంగాణను ఇవ్వకపోతే అడుక్కునేవారని తీవ్ర వ్యాఖ్య

కేటీఆర్ అమెరికాలో బాత్రూమ్ లు కడుక్కునేవాడివని ఎద్దేవా



హైదరాబాద్(శుభ తెలంగాణ):నీళ్లు, నిధులు, నియామకాలు పేరుతో తెలంగాణ ప్రజలను కేసీఆర్ వచించారని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మండిపడ్డారు.తెలంగాణలో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటే..వారిపై నిందలు వేస్తున్నారని విమర్శించారు. రైతు రాజ్యం అని చెప్పి..రైతులను కేసీఆర్ మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేండ్లు ముఖ్యమంత్రి చేసిన కేసీఆర్..వేల కోట్లు అక్రమంగా సంపాదించారని ఆరోపించారు. పెద్దపల్లిలో కాంగ్రెస్ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. 60 ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను సోనియా

వివరాలు 2లో..



## I.N.D.I.A. కూటమిలో లుకలుకలు.. కాంగ్రెస్‌కు అఖిలేశ్ యాదవ్ వార్నింగ్

- మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో విభేదాలు
- రాష్ట్రస్థాయిలో పొత్తులు పని చేయవంటే కూటమిలో చేరేవాళ్లం కాదన్న అఖిలేశ్
- లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తుపై పునరాలోచన చేస్తామని స్పష్టీకరణ

వివరాలు 2లో..

### కర్ణాటక హైకోర్టులో డీకే

## శివకుమార్‌కు భారీ ఎదురుదెబ్బ

- డీకేపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు
- కేసును కొట్టివేయాలని కోరుతూ డీకే పిటిషన్
- పిటిషన్ ను తోసిపుచ్చిన హైకోర్టు

వివరాలు 2లో..



## బీజేపీకి ఓటేస్తే బీఆర్ఎస్ కు వేసినట్టే

- కేసీఆర్, మోదీ కలిసి సింగరేణిని అదానీకి అమ్మాలని చూశారు : రాహుల్ గాంధీ
- వారు నాపై విమర్శలు చేస్తుంటే సంతోషంగా ఉంది!: రాహుల్ గాంధీ
- మంథనిలో బస్సు యాత్రలో పాల్గొన్న రాహుల్ గాంధీ
- బీజేపీకి మజ్లిస్, బీఆర్ఎస్ మద్దతుగా ఉన్నాయని ఆరోపణ



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం ఒక్కటేనన్నారు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ. బీజేపీకి ఓటేస్తే బీఆర్ఎస్ కు వేసినట్టేనని చెప్పారు. పెద్దపల్లిలో జరిగిన విజయభేరి సభలో రాహుల్ గాంధీ మాట్లాడారు. కేసీఆర్, మోదీ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారని, కేసీఆర్, మోదీ కలిసి సింగరేణిని అదానీకి అమ్మాలని చూశారని ఆరోపించారు. కానీ కాంగ్రెస్ అడ్డుకుందని తెలిపారు. సింగరేణి ప్రైవేటుపరం కాకుండా కాపాడుతామని హామీ ఇస్తున్నానని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పుకోచ్చారు. తెలంగాణతో తనకున్నది

వివరాలు 2లో..

## తెలుగు రాష్ట్రాల నుంచి ఒకే ఒక్కడు..

## చత్తీస్‌గఢ్ బీజేపీ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో బండి

- చత్తీస్‌గఢ్ ఎన్నికల్లో బండి సంజయ్ ప్రచారం
- మొత్తం 40 మందితో కూడిన జాబితాను విడుదల చేసిన బీజేపీ
- స్టార్‌క్యాంపెయినర్ల జాబితాలో మోదీ, అమిత్ షా, నడ్డా

వివరాలు 2లో..



## రాహుల్ గాంధీ... నీకు తెలివిలేదేమో...

## రేవంత్ గురించి నీకు తెలియదు

- రేవంత్ రెడ్డి బీజేపీ కోవర్ట్... మీ పార్టీని గంపగుత్తగా తీసుకెళ్తాడన్న కేటీఆర్
- మేం ఎవరికీ బీ టీమ్ కాదని కాంగ్రెస్ చోర్ టీమ్ అని కేటీఆర్ విమర్శ
- ఏ నుంచి జెడ్ వరకు కాంగ్రెస్ కుంభకోణాలకు లెక్కలేదన్న కేటీఆర్

వివరాలు 2లో..




## గాజాలో భారతీయుల తరలింపుపై విదేశాంగ శాఖ కీలక ప్రకటన

ఇజ్రాయెల్ - హమాస్ పోరులో భారతీయులెవరూ మరణించినట్లు నివేదికలు లేవన్న భారత్

కేరళకు చెందిన మహిళా కేర్‌టేకర్ గాయపడి చికిత్స పొందుతున్నట్లు వెల్లడి

అవకాశం దొరికితే మాత్రం గాజా నుంచి బయటకు తీసుకు వస్తామన్న విదేశాంగ శాఖ



హైదరాబాద్(శుభ తెలంగాణ): హమాస్ మిలిటెంట్లు లక్ష్యంగా ఇజ్రాయెల్ భీకర దాడి చేస్తోంది. గాజాలో పరిస్థితులు దయనీయంగా ఉన్నాయి. లక్షలాదిమంది నిరాశ్రయులయ్యారు. ఆసుపత్రి వద్ద సంభవించిన పేలుడు ఘటనలో వందలాది మంది మృతి చెందారు. ఇది అందరినీ కలిచివేసింది. గాజాలో పౌరుల మరణాలు, పరిస్థితులపై భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దానిని అంతర్జాతీయ సమాజం ఎదుర్కోవాలని పిలుపునిచ్చింది.ఇక్కడి భారతీయుల పరిస్థితిపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. ఇజ్రాయెల్ - హమాస్ పోరులో భారతీయులెవరూ మరణించినట్లు నివేదికలు లేవని తెలిపింది. కేరళకు చెందిన ఓ మహిళా కేర్‌టేకర్ మాత్రం గాయపడగా.. ప్రస్తుతం కోలుకుంటున్నట్లు తెలిపింది. గాజాలో గతంలో నలుగురు భారతీయులు ఉండేవారని, ప్రస్తుతం ఆ సంఖ్యపై స్పష్టత లేదని పేర్కొంది. గాజా నుంచి ప్రస్తుతం అయితే భారతీయులను తరలించే పరిస్థితి లేదని,

అవకాశం దొరికితే మాత్రం బయటకు తీసుకు వస్తామని తెలిపింది. కాగా, ఆపరేషన్ అజయ్ పేరిట కేంద్రం ఇప్పటి వరకు ఐదు విమానాల్లో 18 మంది నేపాలీలు సహా 1200 మందిని ఇజ్రాయెల్ నుంచి భారత్ కు తరలించింది. స్థానిక పరిస్థితులను పరిశీలించి అవసరమైతే మరిన్ని విమానాలు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉంది. ఇదిలా ఉండగా పాలస్తీనా అథారిటీ అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్‌తో ప్రధాని నరేంద్రమోదీ ఫోన్ లో మాట్లాడారు. అల్ అహ్లీ ఆసుపత్రి ఘటనపై సంతాపం వ్యక్తం చేశారు.

# బీజేపీకి ఓటేస్తే బీఆర్ఎస్ కు వేసినట్టే

- మొదటి పేజి తరువాయి

రాజకీయ సంబంధం కాదన్న రాహుల్ .. తెలంగాణ ప్రజలతో తనకున్నది ప్రేమ, కుటుంబ అనుబంధమని చెప్పారు. తెలంగాణకు రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ ఎన్నికలు దొరల తెలంగాణ , ప్రజల తెలంగాణకు మధ్య జరుగుతున్నాయని అభివర్ణించారు. తెలంగాణ వచ్చి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదన్నారు రాహుల్ గాంధీ. కేసీఆర్ ఇచ్చిన హామీలు ఈ పదేళ్లలో నెరవేర్చారా లేదా అని ప్రజలు ఆలోచించాలని కోరారు. కేసీఆర్ ఒక సీఎంగా కాకుండా.. ఓ రాజు లాగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ ఫ్యామిలీ ప్రభుత్వంలోని కీలక శాఖలను చూస్తుందని విమర్శించారు. కాళేశ్వరంలో వలన కాంట్రాక్టర్లకు మాత్రమే మేలు జరిగిందని చెప్పారు. ధరణి పోర్టల్ ద్వారా పేదల భూములు లాక్కున్నారని ఆరోపించారు. భూముల రికార్డులను మార్చి పేదలను ముంచారని తెలిపారు . భూస్వాములకే రైతుబంధు ఉపయోగపడిందని రాహుల్ చెప్పారు.

మజ్లిస్ పార్టీ దేశవ్యాప్తంగా ఎన్నికల్లో పాల్గొని బీజేపీకి సహకరిస్తోందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. మంథనిలో నిర్వహించిన బస్సుయాత్రలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఒంటరి కాదని, బీజేపీ, మజ్లిస్‌తో కలిసి అది ముందుకు సాగుతోందని ఆరోపించారు. తాను బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతున్నానని, అందుకే తనపై ఎన్నో కేసులు పెట్టారన్నారు. తన సభ్యత్వాన్ని లాక్కున్నారని, తన ఇంటిని లాక్కున్నారన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ బీజేపీకి మద్దతిస్తున్నారన్నారు. అందుకే ఆయన వెంట సీబీఐ, ఈడీలు పడవన్నారు.

బీజేపీతో పోరాడుతున్నానని నిరంతరం తన డీఎన్ఏ గుర్తు చేస్తోందని, బీజేపీకి మద్దతిచ్చేవారు తనపై విమర్శలు చేస్తోంటే తన పోరాటం సవ్యంగా సాగుతోందని అర్థమవుతోందన్నారు. అది తనకు చాలా సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ హవా కొనసాగుతుందని, ఇక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. కులగణన ఎక్స్‌రే వంటిదన్నారు. అందుకే తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎక్స్‌రే అంటే కులగణన చేయిస్తామన్నారు.

# రాహుల్ గాంధీ... నీకు తెలివిలేదేమో...
# రేవంత్ గురించి నీకు తెలియదు

**హైదరాబాద్ :** తాము ఎవరికీ 'బీ' టీమ్ కాదని, కాంగ్రెస్ పార్టీయే ఒక 'సీ' టీమ్ అని, అంటే చోర్ టీమ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీజేపీకి బీఆర్ఎస్ బీ టీమ్ అని కాంగ్రెస్, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందించారు. నిన్న రాహుల్ గాంధీ మాట్లాడుతూ తాము బీజేపీకి బీ టీమ్ అంటున్నాడని, కానీ కాంగ్రెస్ చోర్ టీమ్ అన్నారు. ఏ టు జెడ్ కుంభకోణాలు చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. ఏ అంటే ఆదర్శ్ స్కామ్, బీ అంటే బోఫోర్స్ స్కామ్, సీ అంటే కామన్వెల్త్ స్కామ్.. ఇలా జెడ్ వరకు ఉన్నాయన్నారు.ఆకాశం నుంచి పాతాళం వరకు దోచుకున్న దగుల్బాజీ పార్టీ కాంగ్రెస్ అన్నారు. ఆకాశంలో ఎగిరే అగస్టా నుంచి పాతాళంలోని బొగ్గు వరకు దేనినీ వదలకుండా దోచుకుందన్నారు. స్వయంగా కేంద్రమంత్రులు జైలుకెళ్లారన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో నిందితులు వచ్చి తమను విమర్శిస్తున్నారన్నారు. ఇక్కడ కాంగ్రెస్ నుంచి పది మంది గెలిచినా పన్నెండు మంది గెలిచినా రేవంత్ రెడ్డి వారిని గంపగుత్తగా తీసుకొని వెళ్లి బీజేపీలో చేరుతారన్నారు. రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డి సంగతి తెలియదని, బీజేపీ మీ పార్టీలో పెట్టిన కోవర్టే రేవంత్ అన్నారు. రేపు ఎన్ని సీట్లు గెలిచినా వారిని బీజేపీకి తీసుకువెళ్తాడన్నారు. ఈ విషయంలో మీకు తెలివి లేదేమో కానీ పక్కన ఉన్నవారిని అడగాలని రాహుల్ గాంధీకి సూచించారు. బీజేపీనే ఆయనను మీ కాంగ్రెస్ పార్టీలోకి పంపించిందన్నారు. రేవంత్ మీ పార్టీని మింగడం ఖాయమన్నారు.

# సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకుంటే.. కేసీఆర్ కుటుంబం నాంపల్లి దర్గా దగ్గర అడుక్కునేది

గాంధీ నెరవేర్చారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ ఇవ్వకుంటే కల్వకుంట్ల కుటుంబం నాంపల్లి దర్గా దగ్గర బిచ్చం ఎత్తుకునేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఇవ్వకపోతే కేటీఆర్ అమెరికాలో బాత్రూమ్ లు కడిగేవారని చురకలంటించారు. కాంగ్రెస్ తెలంగాణకు ఏం చేశారంటూ కేటీఆర్ అహంకారపు మాటలు మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టు, కోయిల్ సాగర్, పాలమూరు రంగారెడ్డి, శంషాబాద్ ఎయిర్ పోర్టు, ఓఆర్ఆర్, మెట్రో రైల్ వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను తెలంగాణలో చేసింది కాంగ్రెస్ పార్టీ అని స్పష్టం చేశారు. తెలంగాణకు జవహార్ లాల్ నెహ్రూ స్వాతంత్ర్యం తెచ్చారని..రాజీవ్ గాంధీ దేశానికి కంప్యూటర్ పరిచయం చేశారని గుర్తు చేశారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ప్రాణాలు అర్పించారని చెప్పారు. సోనియా గాంధీ, సోనియా గాంధీలకు ప్రధాని పదవిని చేపట్టే అవకాశం వచ్చినా తిరస్కరించారని తెలిపారు. తెలంగాణ ప్రజల కోసం సోనియా గాంధీ ఆరు గ్యారెంటీలు ప్రకటించారని రేవంత్ రెడ్డి తెలిపారు. మోదీ సిలిండర్ కు రూ. 1200 వసూలు చేస్తుంటే..కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కేవలం రూ. 500కే సిలిండర్ ఇస్తామన్నారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. రైతు భరోసా కింద ఏడాదికి రూ. 15 వేలు ఇస్తామని చెప్పారు. వృద్ధులకు రూ. 4వేల పింఛన్ అందిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద రూ. 5 లక్షలు, ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చారు. ఇవన్నీ ఇవ్వాలంటే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# బి ఆర్ ఎస్ చేరికలతో సాగిపోతున్న కాంగ్రెస్ ప్రచారం....





- కెసిఆర్ అవినీతి పాలనకు చరమ గీతం పాడాలి
- సామాన్యుడికి పేదలకు అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- కాంగ్రెస్ అభ్యర్థి నలమాధ పద్మావతి రెడ్డి

కెసిఆర్ అవినీతి పాలనకు చరమ గీతం పాడాలని కోదాడ కాంగ్రెస్ అభ్యర్థి నలమాధ పద్మావతి రెడ్డి అన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన గడపగడపకు కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం అనంతగిరి మండలం ఖానాపురం,అజ్మీర తండా,వెంకట్రామాపురం,పాత గోల్ తండా, మిట్య తండా,కొత్త గోల్ తండా, అమీనాబాద్,అనంతగిరి. గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మొదటగా ఖానాపురం గ్రామానికి చేరుకున్న పద్మావతికి ఆ గ్రామం నుండి పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో హాజరై ద్విచక్ర వాహనలతో ర్యాలీ తీసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం కింద వచ్చేవి మహిళలకు ఒకరకమైన వరాలు అని,అందులో గ్యాస్ కేవలం 500 రూపాయలకే ప్రతి నెల కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని,అలాగే రాష్ట్రంలోని మహిళలందరికీ ఆర్టీసీ బస్సు ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం కల్పిస్తుందని ఆయన తెలిపారు.రైతు బంధు ప్రస్తుతం 10వేల రూపాయల నుంచి 1530 రూపాయలకు పెంచాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థి పది లక్షల రూపాయలు ఎడ్యూకేషన్ లోన్ సౌకర్యం కల్పిస్తుందని, ఆరోగ్య శ్రీ పథకం కూడా పది లక్షల రూపాయలకు పెంచామని ఆయన తెలిపారు.రేపు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 2లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేసి నిరుద్యోగుల కల సాకారం చేయడానికి కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్



ప్రభుత్వం కోసం ఎదురు చూస్తున్నారని త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.సామాన్యుడికి పేదలకు అండగా ఉండేది ఒక కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని ఆమె పేర్కొన్నారు. అధికార పార్టీబెదిరింపు రాజకీయాలకు స్వస్తిపలకాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం వెంకట్ రెడ్డి, బానోత్ బాబు నాయక్, మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు, నాయకులు కనగాల వీరయ్య,పల్లె చుక్కయ్య,వేణు,గాదె వెంకన్న,గాదే రామారావు,ఉయ్యాల వీరయ్య గౌడ్, ముత్తినేని కోటేశ్వరరావు గుండ్లపల్లి రామారావు, పలు గ్రామాల సర్పంచ్లు. ఎంపీటీసీలు. గ్రామ శాఖ అధ్యక్షులు.వార్డు నెంబర్లు కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# కర్ణాటక హైకోర్టులో డీకే శివకుమార్ కు భారీ ఎదురుదెబ్బ

కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కు కర్ణాటక హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో తనపై సీబీఐ దాఖలు చేసిన కేసును కొట్టివేయాలని హైకోర్టులో శివకుమార్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. అంతేకాదు ఈ కేసు విచారణను మూడు నెలల్లో పూర్తి చేయాలని సీబీఐని ఆదేశించింది. డీకే ఆస్తుల విచారణపై ఉన్న స్టేను ఎత్తివేసింది. అక్రమాస్తుల కేసులో డీకేపై 2020 అక్టోబర్ 3న సీబీఐ ఎఫ్ఐఆర్ ను నమోదు చేసింది.

### తెలుగు రాష్ట్రాల నుంచి ఒకే ఒక్కడు..
# చత్తీస్‌గఢ్ బీజేపీ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో బండి

తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి నుంచి తప్పించిన తర్వాత బండి సంజయ్‌ను ఖాళీగా ఉంచిన అధిష్ఠానం ఇప్పుడు ఆయనకు చత్తీస్‌గఢ్ సేవలు అప్పగించింది. చత్తీస్‌గఢ్‌కు త్వరలోనే ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బండిని స్టార్ క్యాంపెయినర్‌గా నియమించింది. మొత్తం 40 మంది స్టార్ క్యాంపెయినర్లను ఎంపిక చేయగా, అందులో తెలుగు రాష్ట్రాల నుంచి బండి ఒకరికే చోటు దక్కడం గమనార్హం. బీజేపీ విడుదల చేసిన చత్తీస్‌గఢ్ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ప్రధాని నరేంద్రమోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, కేంద్రమంత్రి అమిత్ షా కూడా ఉన్నారు.

# I.N.D.I.A. కూటమిలో లుకలుకలు.. కాంగ్రెస్‌కు అఖిలేశ్ యాదవ్ వార్నింగ్!

I.N.D.I.A%. కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న సమాజ్ వాది పార్టీ అధినేత అఖిలేశ్ కాంగ్రెస్ పార్టీకి షాకిచ్చారు. మరికొన్ని రోజుల్లో వివిధ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు, ఆరేడు నెలల్లో లోక్ సభ ఎన్నికలు ఉన్న సమయంలో అఖిలేష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ కూటమిలోని ఇతర పార్టీలను కాంగ్రెస్ ఫూల్ చేస్తోందన్నారు. రాష్ట్రస్థాయిలో పొత్తులు పని చేయవని చెబుతోందని, అలా చెప్పి ఉంటే ముందే I.N.D.I.A%. కూటమికి దూరంగా ఉండేవారమని చెప్పారు. ఇప్పటికీ మించిపోయింది లేదని లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తుపై తమ పార్టీ పునరాలోచన చేస్తోందన్నారు.

మధ్యప్రదేశ్ అసంబ్లీ ఎన్నికల్లో పోటీకి సంబంధించి కాంగ్రెస్, ఎస్పీ మధ్య విభేదాలు తలెత్తాయి. దీంతో సమాజ్‌వాది పార్టీ... కాంగ్రెస్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. I.N.D.I.A%. పేరుతో జాతీయస్థాయిలో కూటమి ఏర్పడినప్పుడు రాష్ట్రాలకు కూడా వర్తింపచేయాలని డిమాండ్ చేస్తోంది. కానీ కాంగ్రెస్ రాష్ట్రాలకు వర్తించదని చెబుతోందని అంటోంది. మధ్యప్రదేశ్‌లో పోటీకి సంబంధించి తాను కమల్ నాథ్‌తో మాట్లాడానని, పార్టీ పనితీరు గురించి, గతంలో ఎస్పీ ఎమ్మెల్యేలు గెలిచిన స్థానాల గురించి, రెండో స్థానంలో నిలిచిన అభ్యర్థుల గురించి చర్చించానన్నారు. ఆరు స్థానాల్లో అభ్యర్థులను ఉపసంహరించుకోవడానికి కాంగ్రెస్ అంగీకరించిందని, కానీ వాళ్లు అభ్యర్థులను ప్రకటించేముందు తమను సంప్రదించలేదన్నారు. రాష్ట్రస్థాయిలోను కూటమి లేదనుకుంటే తాము జాతీయస్థాయిలో వారితో ఎలా కలుస్తామన్నారు. వాళ్లు ఎలా ఉంటే తాము అలాగే ఉంటామన్నారు.

# వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో వైద్యం అందించాలి

### వైద్యరంగంలో కోదాడ అభివృద్ధి ప్రశంసనీయం
### కార్పొరేట్ స్థాయి వైద్యం కోదాడ లోకి అందుబాటులోకి రావడం అభినందనియం..
### కోదాడలో స్వాతి వైద్యశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్





కోదాడ పట్టణంలో సత్వర వైద్య సేవలు అందుబాటులోకి తేవడం అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో డాక్టర్ సుబ్బారావు వైద్యశాల ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన స్వాతి హాస్పిటల్లో వారు ప్రారంభించి మాట్లాడారు. కోదాడ ప్రాంత ప్రజలు సుదూర నగరాలకు వెళ్లకుండా అందుబాటులో కార్పొరేట్ వైద్య సేవలు అందుబాటులోకి చేస్తున్న కోదాడ ప్రాంత వైద్యులను అభినందించారు. ఆపద సమయంలో వ్యాపార దృక్పథంతో కాక సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించి ప్రజల ప్రాణాలు కాపాడాలని వైద్యులను సూచించారు. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని కొనియాడారు. స్వాతి వైద్య శాల ఏర్పాటు చేసిన వైద్యులు డాక్టర్ నర్సింగ్ రంజిత్, డాక్టర్ స్వాతి జ్యోతిర్మయి లను వారు అభినందించారు. వైద్యశాలలో అందుబాటులో ఉండే సౌకర్యాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యశాల యాజమాన్యం ఎమ్మెల్యే లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీపతి రెడ్డి డాక్టర్ ప్రమీల డాక్టర్ ఏ రామారావు డాక్టర్ ప్రసాద్ ,డాక్టర్ సురేష్, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నిర్ణయానికి కట్టుబడి పని చేస్తాం...





కాంగ్రెస్ పార్టీ టిపిసిసి జనరల్ సెక్రెటరీలు...

**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కొలన్. హన్మంత్ రెడ్డికి టికెట్ కేటాయించింది పార్టీ హైకమాండ్. అయితే.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించిన వారిలో కొలన్. హన్మంత్ రెడ్డితో పాటు టీపీసీసీ జనరల్ సెక్రటరీలుగా ఉన్న నర్సారెడ్డి భూపతిరెడ్డి, సొంటిరెడ్డి పున్నారెడ్డిలు, జ్యోత్స్నా శివారెడ్డి మరియు సుమిత్రా జీవెందర్ రెడ్డి కూడా ఉన్నారు. కానీ.. కాంగ్రెస్ అధిష్టానం ఎంతో కసరత్తు అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ టికెట్‌ను కొలన్. హన్మంత్ రెడ్డికే కేటాయించింది. ఈ క్రమంలోనే ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్. హన్మంత్ రెడ్డి.. నర్సారెడ్డి భూపతిరెడ్డి, సొంటిరెడ్డి పున్నారెడ్డి, జ్యోత్స్నా శివారెడ్డి , సుమిత్రా జీవెందర్ రెడ్డి మరియు ఇతర ముఖ్య నాయకులను కలిశారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి, పున్నారెడ్డి, జ్యోత్స్నా శివారెడ్డి , సుమిత్రా జీవెందర్ రెడ్డి లు.. పార్టీ టికెట్ కేటాయించిన కొలన్. హన్మంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాదు.. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కొలన్. హన్మంత్ రెడ్డికి తమ పూర్తి మద్దతు, సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. కొలన్. హన్మంత్ రెడ్డి గెలుపు కోసం తమ శాయశక్తులా ప్రయత్నం చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశాలను తాము శిరసావహిస్తామని.. నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలకు ప్రణాళికలు చేపడతామని స్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కొలన్. హన్మంత్ రెడ్డి గెలుపుకు తమ వంతు సహకారం ఉంటుందని కొలన్. హన్మంత్ రెడ్డికి భరోసా ఇచ్చారు నర్సారెడ్డి భూపతిరెడ్డి, సొంటిరెడ్డి పున్నారెడ్డి జ్యోత్స్నా శివారెడ్డి , సుమిత్రా జీవెందర్ రెడ్డి మరియు ముఖ్య నాయకులు.

# కాంగ్రెస్ లోకి పోలేదు.. BRS లోనే కొనసాగుతాం..




**ఖమ్మం జిల్లా శుభ తెలంగాణ :**
BRS అభ్యర్థి పువ్వాడ గెలుపే లక్ష్యంగా పని చేస్తాం.
మంత్రి పువ్వాడ సమక్షంలో BRS కండువా కప్పుకున్న మాజీ కార్పొరేటర్ లక్ష్మీ సుజాత రవి కాంత్.
కాంగ్రెస్ నాయకుడు తుమ్మల నాగేశ్వరరావు మా ప్రమేయం లేకుండా బలవంతంగా కాంగ్రెస్ కండువా కప్పి ఫోటోలు తీసుకుని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం హేయమైన చర్య అని మాజీ కార్పొరేటర్ ఉట్కూరి లక్ష్మీ సుజాత రవికాంత్ ధ్వజమెత్తారు. ఖమ్మం నగరం డివిజన్ లో జరిగిన సమావేశం వద్దకు వచ్చి మంత్రి పువ్వాడ సమక్షంలో BRS కండువా కప్పుకున్నారు..
ఈ సందర్భంగా వారు మాట్లాడారు.. ఈరోజు సాయంత్రం మా అనుమతి లేకుండా ఇంట్లోకి వచ్చి తమ వెంట తెచ్చుకున్న కండువాలు మెడలో వేసి ఫోటోలు తీయడం సిగ్గుచేటన్నారు.
కనీసం మా అనుమతి కూడా అడగకుండా ఇలా దౌర్జన్యంగా పార్టీలోకి బలవంతంగా ఎందుకు తీసుకోవడం అని ఆవేదన వ్యక్తం చేశారు.
తాము పార్టీలోని కొనసాగుతున్నామని స్పష్టంగా చెప్పినప్పటికీ బలవంతం చేరుకోవడం పెద్ద మనిషి హోదాలో ఉన్న తుమ్మల నాగేశ్వర రావు ఇలా చేయడం పద్ధతి కాదని హితవు పలికారు.
మేము BRS పార్టీలో గౌరవంగా కొనసాగుతున్నామని, రానున్న ఎన్నికల్లోBRS అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ గారి గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నామని, ఇక ముందు కూడా చేస్తామని స్పష్టం చేశారు.
దయచేసి తప్పుడు ధోరణిలో మా పార్టీ నాయకులను, కార్యకర్తలను ఇలాంటి బలవంతపు చేరికలు చేయొద్దు అని సూచిస్తున్నామని చెప్పారు.
పువ్వాడ అజయ్ కుమార్ గారి గెలుపు కోసం శక్తివంచన లేకుండా పని చేసి గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.

# కన్నుల పండుగగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

● ఐదవ రోజు లక్ష్మిదేవి అవతారంలో అమ్మవారు



**వలిగొండ శుభ తెలంగాణ :**వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో శాంతినగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుచున్నారు. ఈ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు అయినటువంటి లక్ష్మి దేవి అవతారంలో అమ్మవారిని అలంకరించి రంగురంగుల పుష్పాలతో నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 15వ తారీఖు నుండి 24వ తేదీ వరకు జరిగే నవరాత్రి ఉత్సవాలలో భక్తులు పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలిచి తల్లి కృపకు పాత్రులు కాగలరని మండప పూజారి ప్రసాద్ శర్మ తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో శాంతినగర్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# కాటారం సభలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై విరుచుకుపడ్డ మంత్రి ఎర్రబెల్లి



**మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**

**మంత్రి ఎర్రబెల్లి కామెంట్స్:**
- రేవంత్ రెడ్డి ఓ 420. లఫెంగ్
- రేవంత్... నన్ను దద్దమ్మ అంటావా?
- నీ లాగా బ్రోకర్ మాటలు నాకు రావు కాబట్టి నేను దద్దమ్మ నే!
- అందుకే నన్ను ప్రజలు 7 సార్లు గా గెలిపిస్తున్నారు
- నువ్వు ఒకసారి పోటీ చేసిన కాడ మళ్ళీ చేయవు. ఓడి పోతున్నావు
- నువ్వో చిల్లర గాడివి. అని దేశమంతా అంటున్నది. నీ మాటలు ఎవరూ నమ్మరు
- నీ పార్టీ వాళ్లే నిన్ను తిడుడతున్నరు
- నువ్వు 10కోట్లు, 20కోట్లకు టిక్కెట్లు అమ్ముకున్నావని చెబుతున్నారు
- Abvp, trs, TDP లు మారి, కాంగ్రెస్ కు వచ్చినవు
- నీవు వచ్చినంకనే, కాంగ్రెస్ నాశనం అయిందని మీ పార్టీ వాళ్ళే అంటున్నారు
- ఓటుకు నోటు కేసులో జైలు కు పోయి వచ్చినోడు
- అయన రాసేస్తే... నువ్వు చదువుతానవు రాహుల్.
- నీకు కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ఏమి తెలుసు?
- సింగరేణి గురించి ఏమి తెలుసు?
- మీ 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఇలాంటి ప్రాజెక్ట్ ఎక్కడైనా కట్టారా...?
- కాళేశ్వరం ప్రాజెక్ట్ విలువ కూడా తెలియదు. లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుంది?
- ఎవరో రాసిస్తే మాట్లాడటం కాదు
- ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిని చూసి మాట్లాడు
- నన్ను దద్దమ్మ అనే హక్కు రేవంత్ రెడ్డి కి ఎక్కడిది?
- నా గురించి మాట్లాడితే ప్రజలు నమ్మరు
- నీ నోట్లో ప్రజలు ఉంచే రోజులు దగ్గర్లో వున్నాయి.

# నర్సారెడ్డి భూపతిరెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోలన్ హనుమంత్ రెడ్డి...



**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :**టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోలన్ హన్మంత్ రెడ్డి .ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలందరు సమిష్టిగా కృషి చేయాలని,అందుకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అందరూ ఒక్క తాటిపైకి వచ్చి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా అగురవేయడానికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లు అందజేత

ఉద్యమకారుల ఫోరం మైనార్టీ సెల్ కన్వీనర్ ఎస్ కే చాంద్ పాషా



**వలిగొండ శుభ తెలంగాణ :**గురువారం రోజున రామన్నపేట పట్టణ కేంద్రంలోని హంస ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థలో శిక్షణ పొందిన సూరారం గ్రామానికి చెందిన కందుల లక్ష్మి మరియు పల్లివాడ గ్రామానికి చెందిన దండిగ శోభ లకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్, హంస ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె చాంద్ శిక్షణ పొందిన మహిళలకు తన వంతు సహాయంగా ఉచితంగా కుట్టు మిషన్లు అందజేశారు బీద మహిళలకు ఆర్థిక సహాయం చేయుటకు దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరారు మాట్లాడుతూ ఆర్థికంగా ఎదగాలని పనితనం మెరుగుపరచాలని మిగతా వారికి ఆదర్శంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో కందుల నరసింహ ,దండిగ నరసింహ ,మణి, హేమంత్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు

# పాలకుర్తిలో BRS పార్టీకి భారీ షాక్

కాంగ్రెస్ పార్టీలోకి చేరికల జోష్



**మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం మడిపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు సుమారు 20 మంది కార్యకర్తలు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ పేదలకు భూములు ఇవ్వాలన్న, ఇండ్లు కట్టించలన్న, మన పొలాలకు నీళ్ళు రావాలన్న, మన బిడ్డలకు ఉద్యోగాలు రావాలన్న, పరిశ్రమలు ఏర్పాటు జరగాలన్న రావాల్సింది కాంగ్రెస్ ప్రభుత్వమే.
9 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు, తెలంగాణ రాష్ట్ర మెచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి తొమ్మిది సంవత్సరాల చేయని అభివృద్ధి, ఐదు సంవత్సరాలు చేసి చూపిస్తాం
దళిత బందు ఇయ్యలే, బీసీ బందు ఇయ్యలే, గిరిజన బందు ఇయ్యలే, డబల్ బెడ్ రూమ్ ఇయ్యలే, గృహలక్ష్మి ఇయ్యలే...
అన్నీ బంద్ చేసిన %దీ=వా% సర్కారును కూడా డిసెంబర్ 30 తేదీన బంద్ చేద్దాం...
రాబోయే ఎన్నికల్లో 45 రోజులు మీరు నాకోసం కష్టపడండి, వచ్చే ఐదేళ్లు మీ అభివృద్ధి కోసం నేను కష్టపడతా..
నేను ఎమ్మెల్యే గెలిచిన తర్వాత నాకు వచ్చే జీతాన్ని కూడా పాలకుర్తి నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసమే ఉపయోగిస్తాను రాబోయే ఎన్నికల్లో ఈ దగా దయాకర్ రావుని తరిమి కొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ గెలుపుకై ఒక సైనికులు లాగా పనిచేయాలి.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా....

పెద్దవంగర మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాజీ %మీూూ%,తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శ్రీ ట్రస్ట్ చైర్మన్ డా. %చీ% సుధాకర్ రావు తో కలిసి పాల్గొన్న గౌరవ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




**మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**%దీ=వా% పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా.... అని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం, పెద్దవంగర మండలకేంద్రంలో గ్రామాల వారీగా వేరు వేరుగా కార్యకర్తలతో సమావేశమయ్యి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ... %దీ=వా% పార్టీ కార్యకర్తలు మరోసారి %దీ=వా% పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్త సమస్యలను తీర్చే బాధ్యత తనదేనన్నారు. కార్యకర్తల కుటుంబంలో సభ్యుడిగా అండగా ఉంటానని మంత్రి ఎర్రబెల్లి హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కలిసికట్టుగా కృషి చేయాలని కార్యకర్తలకు హితవు పలికారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతిపక్షాల విమర్శలను తిప్పి కొట్టాలని మంత్రి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అభివృద్ధి విషయంలో ఎన్నికలు ముగిశాక చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న: కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** హయత్ నగర్ డివిజన్ రాజప్ప నగర్ లో శ్రీ దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా కాలనీలో అమ్మ వారి మండపని దర్శించుకొని పూజ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నరు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు ఎర్రవెలి సత్యనారాయణ, అరుణ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ మరియు షార్ట్ ఫిలిం పోటీలకు ఆహ్వానం

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ I.P.S.,

**(మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా పరిధిలో విద్యార్థిని, విద్యార్థులకు, యువతి, యువకులకు ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ మరియు అదేవిధంగా షార్ట్ ఫిల్మలకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్టు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ %ఖూూ% తెలిపారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ గారు వివరాలను వెల్లడిస్తూ (పోలీస్ ఫ్లాగ్ డే) పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21 నుంచి 31 వరకు వారోత్సవాలు నిర్వహించబడుతాయని. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఈ మధ్య కాలంలో తీసిన (3) ఫోటోలు మరియు తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 22వ తేదీలోపు మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 %ఇ% 8 సైజ్ ఫోటోలను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ పీ.అర్.ఓకు అందజేయాలన్నారు.



ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సహికులు రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మాలు, ఇతర సామాజిక రుగ్మతలు. అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన. ప్రకృతి వైపరీత్యాల్లో పోలీసుల సేవ, ఇతర సంద ర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2022 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు) తీసిన మూడు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి వుంటుంది. మరిన్ని వివరాల కోసం 7702513469 నెంబర్ ద్వారా పీ.ఆర్.ఓ ను సంప్రదించాలన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శ్రమించి అసువులు: బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలకు విద్యార్థులతో పాటు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ కోరారు.

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
శుక్రవారం | మేడ్చల్
20 అక్టోబర్ 2023
www.subhatelangana.in



# డబుల్ ఇంజన్ సర్కారు తోనే సుస్థిర పాలన.

- వన్నాలశ్రీరాములు భారతీయ జనతాపార్టీ (బీజేపీ) పాలకుర్తి నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుల సమ్మేళనం
- స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయడం జరిగింది.



మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సభాధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సమగ్రాభివృద్ధి కేవలం బీజేపీ తోనే సాధ్యం అని తెలిపారు.డబుల్ ఇంజన్ సర్కారు తోనే సుస్థిర పాలన అందుతుంది అని తెలిపారు.తెలంగాణకు తొమ్మిది ఏళ్ళలో తొమ్మిది లక్షల కోట్లు కేటాయించి తెలంగాణ సమగ్రాభివృద్ధి కి మోడీ గారు తోడ్పాటు అందిస్తున్నారు అని తెలిపారు.కేసిఆర్ సర్కారు అన్ని వర్గాలను మోసం చేసి ఓట్లు దండుకోవాలని చూస్తున్నదని, ఉచితాల పేరుతో వరాలు కురిపిస్తోంది అని, తెలంగాణ ప్రజలు విచక్షణ కలిగిన ప్రజలని, నిరంకుశ నిజాం పాలనను అంతం చేసిన ప్రజలని కేసిఆర్ కుటుంబ పాలన అంతం కావడం ఖాయం అని జోస్యం చెప్పారు.ఈసమావేశంలో జనగామ జిల్లా ఇంఛార్జి యాప సీతయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాంమోహన్ రెడ్డి,రాష్ట్ర, జిల్లా నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, కోటేశ్వర్,దొంగరి మహేందర్,రంగు రాములు,దుబ్బ రాజశేఖర్, కన్నయ్య,పరుపాటి రాం మోహన్ రెడ్డి,సాయిని ఝాన్సీ,రచ్చ కుమార్, సోమన్న, నరేందర్,మండల అధ్యక్షులు పల్లె కుమార్, బొచ్చు సురేష్,పులిగిల్ల ఉపేంధర్, కమ్మగాని శ్రీకాంత్, వడ్లకొండ రవి,బొమ్మనబోయిన సుధాకర్, నాయకులు తళారి సోమయ్య, మంగళపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, నవీన్,విజయ్ కుమార్, సంతోష్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సాయిరెడ్డి పల్లిలో బి ర్ యస్ గ్రామయూత్ అధ్యక్షుల ఎంపిక





శుభ తెలంగాణ : నెక్కొండ కేంద్రంలోని సాయిరెడ్డి పల్లి గ్రామంలోని యూత్ సభ్యులందరు నెక్కొండ మండలంలోని బి ర్ యస్ పార్టీ కార్యాలయంలో గురువారం రోజు నర్సంపేట శాసనసభ్యులు ఐనా పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలపార్టీ యూత్ అధ్యక్షులు మేకల వంశీ కృష్ణ సమక్షంలో మేడిద ప్రశాంత్ ను సాయిరెడ్డి పల్లి గ్రామ యూత్ అధ్యక్షులుగా ఏకగ్రీవం చేసి
ఉపాధ్యక్షులు :ముస్కురాకేష్
ప్రధానకార్యదర్శి :పెండ్లి శ్రీకాంత్
కార్యదర్శి : బానోతు వెంకన్న
కోశాధికారి :సిరిమిల్ల హరీష్
ముఖ్యసలహాదారులు :పెంతలనవీన్, జక్కుల కర్ణాకర్, మేడిద రాజవర్ధన్ ఎరుకల రవి, ఎరుకల హరి, మంద ప్రసాద్,
కార్యవర్గం :సిరిమిల్ల వినయ్,మంద విజేందర్,మంద చౌరి కృష్ణ బానోత్ ప్రసాద్ బానోత్ స్వామి లింగాల విద్యాసాగర్ లను ప్రకటిచారు ఈకార్యక్రమంలో సాయిరెడ్డి పల్లి గ్రామసర్పంచ్ మైనేని సుబ్బారావు, ఎంపీటీసీ బండారుపల్లి వినాయకుమారి శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు పెండ్లి జెన్నయ్య, ఉపసర్పంచ్ ముద్దం శ్రీనివాస్, మేడిద శ్రావణ్, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపె లక్ష్యంగా గడపగడప ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ లక్ష్మి గణేష్



శుభ తెలంగాణ :మహబూబా బాద్ జిల్లా బయ్యారం:.. ఇల్లందు నియోజకవర్గ బయ్యారం మండలంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా గడప – గడపకు కాంగ్రెస్ పార్టీ అమలుచేసే 6 గ్యారెంటి సంక్షేమ పథకాలను బయ్యారం మండలం రాంచంద్రాపురం ఎంపీటీసీ లక్ష్మి గణేష్ ఆధ్వర్యంలో స్థానిక వీరబద్ర టెంపుల్ లో పూజా కార్యక్రమం పూర్తి చేసుకొని విస్తృతస్థాయిలోప్రచారం చేయడం జరిగింది.ఇల్లందు నియోజక వర్గ బయ్యారం మండలం రామచంద్రాపురం గ్రామ పంచాయితీ ఎంపీటీసీ భూక్యా లక్ష్మి గణేష్ ఆధ్వర్యంలో రామచంద్రాపురం, పెంకుతాండ, గ్రామాలలొ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలను గడప గడపకి ప్రచారం చేయడం జరిగింది ప్రజల నుండి అపూర్వ స్పందన రావడం జరిగింది.ఈ కార్యక్రమం లో రామచంద్రాపురం గ్రామ శాఖ అధ్యక్షులు మాలోత్ వాచ్య , వాగబోయిన భద్రయ్య ,వార్డ్ మెంబర్ ముక్తి. ఉపేంద్ర, మాలోత్ శారద, సుమతి,వట్టం లక్ష్మయ్య, కల్తీ రామస్వామి, గుగులోత్ ధ్వాలి, వీరన్న,బానోత్ సీతారాములు, బానోత్ రమేష్,ఇస్లావత్ గణేష్, గుగులోత్ రాము, మాలోత్ సక్రం,గ్రామ యూత్ నాయకులు వర్ష సురేష్, ముక్తి ప్రసాద్,పర్షిక ఎర్రయ్య, వాసం నర్సింహా, కుర్సం ఎర్రయ్య, గుగులోత్ మాన్సింగ్, కల్తీ ప్రకాష్ , బానోత్ లింగ, వాగబోయిన సోమయ్య , జాటోత్ సందీప్, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదలకు అండదండగా నిలుస్తున్న ఏజేఆర్ ఫౌండేషన్





- ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించిన ఏజేఆర్ ఫౌండేషన్
- సేవా గుణాలలో మీకు మీరే సాటి
- మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయాలు చేస్తున్న ఎలిమినేట్ జంగారెడ్డి

వలిగొండ శుభ తెలంగాణ :అందరిలో దానం గుణం ఉన్న అటువంటి సేవ చేసే గుణం అదృష్టం కొందరికి మాత్రమే ఉంటుంది.కేవలం మనం చల్లగా ఉండి మంచిగా బతికితే చాలు అనుకునే ఈ రోజుల్లో తన బాగు గురించే కాకుండా ఇతరుల మరియు నిరుపేదల బాగుకోసం నిరంతరం ఆలోచించే పేదల ఆశాజ్యోతి ఏజేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎలిమినేటి జంగారెడ్డి. ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని అనే నానుడిని నిజం చేస్తూ ఎక్కడో హైదరాబాదులో స్థిరపడ్డా కూడా తన ఊరి బాగు కోసం అదేవిధంగా చుట్టుపక్కల గ్రామాల నిరుపేదల కోసం ఎన్నో ఆర్థిక సహాయాలు అందజేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న వ్యక్తి పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన ఎలిమినేటి జంగారెడ్డి. ఇతను చేస్తున్న ఆర్థిక సహాయాలు అంతా ఇంత కావు. అదేవిధంగా రాజకీయాలకు అతీతంగా కులం మతం అనే భేదం లేకుండా తనకు ఉన్నంతలో మరియు తనకు తోచినంతలో సాటివారికి సహాయపడుతూ, ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ ఆపద్బాంధవుడిగా పేరుగాంచిన ఎలిమినేటి జంగారెడ్డి పహిల్వాన్పూర్ గ్రామానికి చెందిన వ్యక్తి అవడం ఆ ఊరి ప్రజలు చేసుకున్న ఎన్నో జన్మల పుణ్యం అని పహిల్వాన్ పూర్ గ్రామ ప్రజలు అన్నారు.

**ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు ఏజేఆర్**

కేవలం ఊరి ప్రజల కోసమే మాత్రమే కాకుండా వలిగొండ మండల కేంద్రంలో కూడా వేసవికాలంలో చలివేంద్రాలను స్థాపించి బాటసారులకు దాహార్తిని తీర్చిన ఘనత వీరికే దక్కిందని కూడా మనం చెప్పుకోవచ్చు. ఇటీవల తన సొంత గ్రామంలో సొంత నిధులతో బతుకమ్మ పండుగ రోజున పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. యువతను సైతం ప్రోత్సహిస్తూవిద్యార్థుల పై చదువుల కోసం కూడా ఆర్థిక సహాయాలను అందజేశారు. అనారోగ్యం బారిన పడి హాస్పటల్లో చికిత్స చేయించుకున్న వారికి కూడా ఆర్థిక సహాయం అందజేశారు.

**ఏ జే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేసిన పలు సేవా కార్యక్రమాలు**

1. పహిల్వాన్పూర్ గ్రామ ప్రజల మరియు చుట్టుప్రక్కల గ్రామాల వారికి అందుబాటులో వైకుంఠ రథమును మరియు ఫ్రీజర్ బాక్స్ ను గ్రామ పంచాయతీకి బహుకరించారు.
2. యువతకు క్రీడోత్సవాలను నిర్వహించి గెలుపొందిన క్రీడాకారులకు నగదును బహుమతులను అందజేశారు.
3. సంక్రాంతి పండుగలకు ఆడపడుచులకు ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు.
4. ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం మంచినీటి వసతిని కల్పించారు.
5. వలిగొండ మండల కేంద్రంలో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు.
6. వలిగొండ మండల పరిధిలోని గ్రామాల దివ్యాంగులకు ఉచిత బస్సు పాసులను పంపిణీ చేశారు.
7. రోడ్డు ప్రమాదంలో గాయపడిన మేకల శ్రీధర్ రెడ్డికి 25వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.
8. గ్రామ ప్రజల కోసం పలగం సినిమాను ప్రదర్శింపజేశారు.
9. మొహరం వేడుకలకు ఆర్థిక సహాయం చేశారు.
10. ముస్లింల మసీదు నిర్మాణానికి విరాళాన్ని అందించారు.

నిరుపేదల కోసం ఎంతో శ్రమకోర్చి వారి బాగుకోసం శ్రమిస్తున్న ఏజేఆర్ ఫౌండేషన్ మరెన్నో మంచి మంచి సేవా కార్యక్రమాలు చేపట్టాలని మనమందరం కోరుకుందాం.






# పాపిరెడ్డి కాలనీలో నూతన కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ను ప్రారంభించిన రఘునాథ్ యాదవ్




రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :ఈసారి ఎన్నికల్లో విజయం తమదేనని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ అన్నారు.
గురువారం లింగంపల్లి డివిజన్ లోనీ పాపిరెడ్డి కాలనీ లో నూతన%శీ%గా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని రఘునాథ్ యాదవ్ ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో, రాష్ట్ర లో అధికారం లోకి రానుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 2018తో పోలిస్తే ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మరింత బలపడిందన్నారు. పలు సర్వేలు కూడా కాంగ్రెస్ పార్టీకే అవకాశం ఉన్నట్లు చెప్పడంతో... నమ్మకం మరింత పెరిగిందన్నారు.
ఈ క్రమంలోనే కాంగ్రెస్ హైకమాండ్ కూడా మిగతా రాష్ట్రాల కన్నా కూడా తెలంగాణపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ వ్యతిరేక ఓటర్లు కాంగ్రెస్ వైపే ఉన్నారని వివరించారు.
ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు గౌడ్, రాజలింగం, సిద్దు, మహేష్, సతీష్, మరియు నియోజకవర్గ నాయకులు భరత్ యాదవ్, చరణ్ రెడ్డి, కిరణ్ రెడ్డి, మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.


# 103 వ రోజు గడపగడపకు బిజెపి రవన్న ప్రజా యాత్ర

**పాపి రెడ్డి కాలనీ వాసులకు పట్టాలు, పేదవారికి ఇండ్లు ఇప్పిచ్చిన ఘనత మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ కే దక్కుతుంది.**

**గోపి చెరువు బి ప్రభుత్వ స్థలాలనుబి అధికార పార్టీ నాయకులు కబ్జాలు చేస్తూ- వసుళ్ళకు పాల్పడుతున్నారు**

**ఓట్లు వేసి ఆశీర్వదించండి అన్ని సమస్యలు పరిష్కరిస్తాం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్**

రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :గడపగడపకు బిజెపి రవన్న ప్రజా యాత్రలో భాగంగా ఈరోజు లింగంపల్లి డివిజన్ పాపిరెడ్డి కాలనీలో పర్యటించడం జరిగింది, అభివృద్ధి అగమైబి అన్యాయం విలయతాండం చేస్తూ ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చక ప్రజలను ఇక్కట్ల పాలు చేస్తున్నారు అని అన్నారు, ఇక్కడ ప్రజలకి డబల్ బెడ్ రూమ్ ఇల్లు, పెన్షన్స్, రేషన్ కార్డ్స్ , నిరుద్యోగ భృతి ఇలా ఎన్నో హామీలు ఇచ్చి ఇ ఓట్లు దండుకున్న ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



పాదయాత్రలో కాలనీవాసులు అనేక సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని రానున్న కొద్ది రోజుల్లోనే భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేగా మీరు గెలిపిస్తే యుద్ధ ప్రాతిపదికన సమస్యలన్నీ పరిష్కరిస్తానని కాలనీవాసులకు మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, రమేష్, అనిల్ కుమార్ యాదవ్, నరసింహా, శ్రీనివాస్, బీరప్ప, భాస్కర్, నర్సింగ్ యాదవ్, రాజేష్ ,ఇమ్రాన్ , అఖిల్ శ్యామ్ ,విజయలక్ష్మి, అరుణ, సుశీల, లక్ష్మి,జ్యోతి శ్యామ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ ను గెలిపిస్తాయి

- బీఆర్ఎస్ మండల మహిళ అధ్యక్షురాలు మద్దెల మంజుల
- పైళ్ళ శేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం



వలిగొండ శుభ తెలంగాణ :వారంటీ లేని గ్యారంటీ పథకాలు ఎన్ని తీసుకువచ్చినా కూడా ప్రజలు నమ్మి కాంగ్రెస్ కు ఓటు వేసే పరిస్థితి లేదనీ మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామ సర్పంచ్ బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు మద్దెల మంజుల నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మూడవసారి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి దళిత బంధు బీసీ బందు ఇటీవల ప్రవేశపెట్టి న మేనిఫెస్టో లోని సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు చేరువయ్యాయని, రాష్ట్రంలోని ప్రజలందరూ ఈ యొక్క సంక్షేమ పథకాలతో ఎంతో లబ్ధి పొందారని రాబోయే రోజుల్లో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో అభివృద్ధి చెందుతుందని, కేసీఆర్ అంటే ప్రజల్లో ఒక నమ్మకం ఉన్నదని అందుకే ఈసారి కూడా సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు,ఎవరెన్ని వారంటీ లేని గ్యారెంటీ పథకాలు పెట్టిన తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అని, తెలంగాణలోని భువనగిరి అసెంబ్లీ అభివృద్ధిలో ముందంజలో ఉంది ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి అసెంబ్లీలో రాష్ట్రంలో ఎక్కడ లేని అభివృద్ధి జరిగిందని,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని అమలయ్యాయని,అందుకే ముచ్చటగా మూడోసారి భువనగిరి ఖిల్లాపై బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగడం ఖాయమని మూడవసారి ఎమ్మెల్యేగా పైళ్ల శేఖర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందుతున్నారని ఆమె అన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించుదాం

- యానాల దామోదర్ రెడ్డి
- రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను ఎన్నికలలోఓడించాలి: సిపిఐ




**వలిగొండ శుభ తెలంగాణ :**వలిగొండ మండలంలోని దుప్పల్లి గ్రామంలో నరిగే యాదయ్య అధ్యక్షతన వలిగొండ మండల కౌన్సిల్ సమావేశం జరిగినది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం దళిత బంధు,గృహలక్ష్మి, బిసి బంధు పథకాలతో ఈ మధ్యకాలంలో ప్రజలను గ్రామంలో అయోమయానికి గురిచేసారని అన్నారు రానున్న శాసనసభ ఎన్నికలలో తిరిగి మూడోసారి అధికారంలోకి రావడానికి బి ఆర్ఎస్ ప్రభుత్వం కలలు కంటుందని అన్నారు ఇప్పటికైనా ప్రజలు యువకులు మద్యానికి డబ్బులకు ప్రలోభాలకు గురి కాకుండా చైతన్యవంతంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ 9 సంవత్సరాలు కాలంలో పూర్తిగా ప్రజా సమస్యల పరిష్కరించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నిరుద్యోగి సమస్య వేలాది మంది విద్యార్థులకు ఉద్యోగాలు రాలేదని ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలను నిలువు దోపిడి చేశారని అన్నారు జిల్లాలోని సాగు, త్రాగునీరు సమస్యలు ప్రాజెక్టులు పూర్తి చేయలేకపోయారని అన్నారు బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు అరాచకాలకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకి దందాలకే పరిమితి అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ ఎన్నికలలో ఇలాంటి ప్రజావ్యతిరేకత కలిగిన బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులను ఈ ఎన్నికలలో ఓడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, మండల కౌన్సిల్ సభ్యులు బాలగోని సత్యనారాయణ, సలిగంజి వీరస్వామి, ఏల్లంకి మహేష్, బలికే మొగులయ్య, బొడిగె సుదర్శన్, కట్ల యాదగిరి,సుద్దాల సాయికుమార్, చేగురి పాపయ్య, తాలూకా యాదగిరి,కోయగుర రాములు, తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేసిన ఎలిమినేటి జంగారెడ్డి



**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన శివరాత్రి శంకరయ్య ఇటీవల అనారోగ్యం బారిన పడడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి తన వంతు సహాయంగా 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధితుడు శివరాత్రి శంకరయ్యకు స్వయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది

## హజ్రత్ మొహమ్మద్ మారూఫ్ షాహిద్ అల్లా దర్గా లో ఫైజాని హౌసే ఆజం దస్తగీర్ జల్సా



**శుభ తెలంగాణ :** మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో తేదీ 20 శుక్రవారం నాడు సాయంత్రం ఫైజాని హౌసే ఆజం దస్తగీర్ జల్సా ఉత్సవాలు నిర్వహించినట్లు దర్గా పీఠాధిపతి సయ్యద్ అహ్మద్ నూరుల్లా హుసేని హసేని ఖాద్రి ఆధ్వర్యంలో జరుగుతాయి కుల మతాలకు అతీతంగా అందరూ పాల్గొంటారు నాతో మై ఫీల్ సమ ఉంటుంది రాత్రి అన్నదాన కార్యక్రమం ఉంటుంది ముఖ్య అతిథులు బిలాల్ జుబేర్ సోఫీ మత పెద్దలు వస్తారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు టేక్మాల్ కో ఆప్షన్ సభ్యులు షేక్ మజహర్ తెలిపారు

## వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలి




**వలిగొండ శుభ తెలంగాణ :**వివిధ వృత్తుల్లోని వృత్తిదారులు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకొని అభివృద్ధి చెందాలని మండల పరిధిలోని వెలువర్తి గ్రామ సర్పంచ్ పసల అన్నా మేరీ శౌరి అన్నారు. గురువారం గ్రామంలో లేబర్ కార్డుదారులకు ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 15 రోజుల ఉచిత శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వివిధ వృత్తుల్లోని వారు శిక్షణ శిబిరాలు ఉపయోగించుకొని వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలని అన్నారు. శిక్షణ కాలంలో ఉపకార వేతనంతో పాటు శిక్షణ అనంతరం సర్టిఫికెట్ ను అందజేస్తారని, అదేవిధంగా వృత్తి నైపుణ్యం సాధించిన వారికి ప్రభుత్వ సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిపిసి జూనియర్ అసిస్టెంట్ హరికృష్ణ, మధు, ఆలకుంట్ల కృష్ణ, మారబోయిన స్వామి, కనకలక్ష్మి, దేవేంద్ర, కృష్ణలీల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గవర్నర్ కు శుభాకాంక్షలు తెలిపిన: కార్పొరేటర్ కళ్లెం నవజీవన్



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు మలక్పేట్ మాజీ ఎమ్మెల్యే నల్లు ఇంద్రసేన అన్ని త్రిపుర గవర్నర్ గా నియమితులైన శుభ సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మలక్పేట్ లోని వారి కార్యాలయంలో కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, బిజెపి సీనియర్ నాయకులు ఎర్రవెలి సత్యనారాయణ, గంగానీ శ్రీను, డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇవిఎం, స్ట్రాంగ్ రూం ల ఏర్పాటుకు చర్యలు






**ఖమ్మం, శుభ తెలంగాణ :**రానున్న శాసనసభ ఎన్నికల దృష్ట్యా వైరా నియోజకవర్గానికి సంబంధించి ఇవిఎం ల భద్రత, రిషిప్షన్ కేంద్ర ఏర్పాటుకు సాంఘీక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల భవనాలను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి గురువారం పరిశీలించారు. వైరా అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి రాండమైజేషన్ తదుపరి ఇవిఎంలు రానున్నట్లు వారు తెలిపారు. మొదట రెసిడెన్షియల్ కళాశాలకు సంబంధించి నూతన భవనాన్ని పరిశీలించి, ఇవిఎం స్ట్రాంగ్ రూం, కమీషనింగ్ కు అనువైన గదుల గురించి పరిశీలించారు. గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్థుల గదులు అన్ని పరిశీలించి, గదుల నిడివి, ఇవిఎం ల భద్రపర్చడం గురించి ఆలోచన చేశారు. అనంతరం రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలకు సంబంధించి ఉన్న పాత భవనాలను పరిశీలించారు. డైనింగ్, డార్మిటరి, ఇతర గదులు పరిశీలించి, పాత భవనాల్లోనే ఇవిఎం, స్ట్రాంగ్ రూం ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇవిఎం స్ట్రాంగ్ రూంకు సంబంధించి ఒక తలుపు మాత్రమే ఉంచి, మిగతా తలుపులు, కిటికీలు, వెంటిలేటర్లు ఇటుకలతో పకడ్బందీగా మూసివేయాలన్నారు. హాల్ లో ఇవిఎం, పోలింగ్ యంత్రాలు భద్రపర్చడానికి కావాల్సిన ఏర్పాట్లు వెంటనే చేపట్టి పూర్తి చేయాలన్నారు. భద్రత దృష్ట్యా చేపట్టాల్సిన బ్యారికేటింగ్, ఇతర చర్యల గురించి అధికారులకు సూచనలు చేశారు. రిషిప్షన్ కేంద్ర ఏర్పాటు, భోజన ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్ ల ఏర్పాటుపై చుట్టూ తిరిగి పరిశీలించారు. చేపట్టాల్సిన చర్యల గురించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. పాత భవనంలో ఎన్నికల సంబంధ పనులు చేపట్టనుండడంతో, నిర్మాణం పూర్తయిన క్రొత్త భవనంలో మిగిలిన టాయిలెట్, ఇతర చిన్న చిన్న పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. విద్యార్థినులు దశరా సెలవుల అనంతరం తిరిగి పాఠశాలకు, కళాశాలకు వస్తారని, వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు ఆలోగా పూర్తి చేయాలన్నారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు డిసిపి ప్రసాద్ రావు, ఏసీపీ రహమాన్, విద్యాశాఖ ఇఇ నాగశేషు, డిఇ వైకుంఠాచారి, తహసీల్దార్లు శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్లు వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ కరుణాకర్ రెడ్డి, విద్యాశాఖ ఏఇ సురేష్, అధికారులు తదితరులు ఉన్నారు.

## మరొక్కసారి నన్ను గెలిపియండి..

**ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి..**

**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**ఉదయపు నడకలో బాగంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే బారాస పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని హరిణ వనస్థలి నందు పలువురు వాకర్స్ సభ్యులను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వాకర్స్ మాట్లాడుతూ.. మా యొక్క మద్దతు ఎప్పుడు ఉంటుంది అని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు.ప్రస్తుతం ఉన్న యోగ షెడ్డు వెడల్పు చేయాలని, ఓపెన్ జిమ్స్ ఎర్పాటు చేయాలని కోరారు. దానికి గాను సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో వాకింగ్ ట్రాక్ నందు మీకు యోగ కోసం షెడ్డు మేమే వేయించడం జరిగింది అని తెలిపారు. అదనపు షెడ్డు నిర్మాణం కూడా చేపట్టడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు. ఓపెన్ జిమ్స్ కూడా ఎర్పాటు చేస్తామని తెలిపారు. ఈ పార్క్ నందు కొన్ని స్థలాలు తప్పుడు పత్రాలు సృష్టించి కొందరు దళారులు అమ్ముకోవడం జరిగింది. వారిపై కొంత జాగ్రత్తగా ఉండాలని, కొని మోసపోవొద్దు అని తెలిపారు. మన పార్క్ దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిమీద ఉందని గుర్తు చేశారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు పరిష్కారం చేయడం జరిగిందని గుర్తు చేశారు. కొన్ని సమస్యలు ఉన్నాయి వాటిని కూడా పరిష్కారం చేస్తామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని కొన్ని చెరువులు కూడా పునరుద్ధరణ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎస్టీపీ ప్లాంట్స్ నిర్మాణం చేపట్టడం జరిగింది అని తెలిపారు. అలాగే ఆనంద్ నగర్ చౌరస్తా వద్ద ఒక నూతన ఫ్లై ఓవర్ నిర్మిస్తే ట్రాఫిక్ నుంచి పూర్తి స్థాయిలో విముక్తి లభిస్తుంది అని తెలిపారు. నన్ను మరొక్కసారి ఆశీర్వదించి భారీ మెజారిటీతో నన్ను గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని సుధీర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు జగదీష్ యాదవ్, విజయ్ భాస్కర్ రెడ్డి, అశోక్ యాదవ్, భాస్కర్ యాదవ్, రాకేశ్, వాకర్స్ సభ్యులు విక్రమ్ రెడ్డి, విద్యాసాగర్ రావు, ఉపేందర్ రావ్, కృష్ణ గౌడ్, బిక్షపతి యాదవ్, మహేందర్ రెడ్డి, నరేందర్ గుప్తా, మల్లేష్, గోపి నాయక్, జగన్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తున్న రజాక్



**శుభ తెలంగాణ :** మద్దిరాల మండలం లోని కుంటపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ ముఖ్య కార్యకర్తలు సమావేశం జరిగినది. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ ఎ రజాక్ ముఖ్య అతిథిగా పాల్గొన్ని వారు మాట్లాడుతూ.. అందరూ సమన్వయంతో పనిచేస్తూ నవంబర్ 30 వ తారీఖున జరుగు ఎన్నికల్లో తుంగతుర్తి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.గాదరి కిశోర్ కుమార్ కారు గుర్తు పై ఓటు వేసి ముచ్చటగా మూడోసారి అత్యధిక మేజారిటితో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు గుడ్ల వెంకన్న,మండల నాయకులు కుందూరు నరసింహ్మారెడ్డి,మండల పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షుడు గోల్కొండ మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నం పెద గండయ్య,గ్రామ రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ గోల్కొండ రవి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో మైనర్ బాలికను వేధించిన వ్యక్తి అరెస్ట్..

**కోర్టులో హాజరు పరిచిన పోలీసులు, వ్యక్తి రిమాండ్, జైలుకు తరలింపు..**



**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :** ప్రేమ పేరుతో మైనర్ బాలికను వేధిస్తున్న సంఘటన అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్ ఏ మన్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని రోజులుగా మండల పరిధిలోని తారామతి పేట గ్రామానికి చెందిన సయ్యద్ అబ్బాస్ అలీ(19) అలియాస్ అబ్బు, తండ్రి సయ్యద్ ఫకీర్ పాషా, అదే గ్రామానికి చెందిన ఒక మైనర్ అమ్మాయి వెంటపడి ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. ఈ విషయం అమ్మాయి వాళ్ళ తల్లిదండ్రులకు తెలిసి అతనిని మందలించిన అతని ప్రవర్తనలో మార్పు రాలేదు.
అమ్మాయి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాడి, బెదిరింపు, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా రిమాండ్, జైలుకు తరలించాము అని అబ్దుల్లాపూర్మెట్ ఇన్స్పెక్టర్ ఎ. మన్మోహన్ తెలిపారు. ఇలా ఎవరైనా వ్యక్తులు మైనర్ అమ్మాయిలు వెంటపడే ప్రేమ పేరుతో వేధించినట్లయితే చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరుగుతుందని ఇన్స్పెక్టర్ ఎ. మన్మోహన్ హెచ్చరించడం జరిగింది.

## బి.ఆర్.ఎస్ పార్టీకి రాజీనామా

- సుర్వి వెంకటేశం గౌడ్,సుర్వీ చంద్రకళ రాజీనామాలు



**చౌటుప్పల్. శుభ తెలంగాణ** :చౌటుప్పల్ మండలం అంకిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు సుర్వి వెంకటేశం గౌడ్ ,రెండవ వార్డు సభ్యురాలు సుర్వి చంద్రకళ గురువారం ఆ పార్టీకి రాజీనామా సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ కాలం నుండి టిఆర్ఎస్ పార్టీలో ఎనలేని కృషి చేశామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో గత కొన్ని 15 సంవత్సరాలుగా పనిచేస్తూ పార్టీ కొరకు కృషి చేశానని తెలిపారు. 2017- 18 లో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా పని చేసి పార్టీ ఎదుగుదలకు కృషి చేశానని తెలిపారు. పార్టీ కోసం పనిచేసే తమ లాంటి నాయకులను, కార్యకర్తలను కొందరు నాయకులు పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నందువల్ల గ్రామంలో పార్టీ కోసం పనిచేసే వారిని గుర్తించకుండా కొందరు స్వార్థ రాజకీయాలు చేస్తున్నందున తనలాంటి వారికి గుర్తింపు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు .వారి వైఖరి నచ్చక టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నామని తెలిపారు. త్వరలో తమ కార్యచరణ ప్రణాళికను ప్రకటిస్తామని పత్రికకు ఇచ్చిన ప్రకటన ద్వారా తెలిపారు.

## కిరాణా షాపులో మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్..



**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ** :అక్రమంగా కిరాణా షాపులో మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్ అయిన సంఘటన అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. అబ్దుల్లాపూర్మెట్ ఇన్స్పెక్టర్ ఎ. మన్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం కిరాణా షాప్ యజమాని ఇస్లావత్ బాలు(42) తండ్రి చిన్య గురువారం సుమారు 12:30 సమయంలో అబ్దుల్లాపూర్మెట్ %జీచీచీఖ=వీ% కాలనీలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఎక్కువ ధరలకు పద్యం అమ్ముతున్నాడనే సమాచారంతో బ్లాక్ నెంబర్ 11/8 లో ఒక కిరాణా షాపు నడుపుతున్న వ్యక్తి కిరాణా సరుకులతో పాటు మద్యం బాటిల్స్ కాటన్ బాక్స్ లలో పెట్టి ఎక్కువ ధరలకు మద్యం అమ్ముతుండగా ఆ కిరాణా షాపులో తనిఖీ చేయగా మొత్తం 73, మద్యం సిసాలు, వాటి విలువ సుమారు 11,411/- రూపాయలు, వ్యక్తిని స్టేషన్కు తరలించి కేసు నమోదు చేశాము అని ఇన్స్పెక్టర్ ఎ. మన్మోహన్ తెలిపారు.

# సాగర్ జలాలను పొదుపుగా వాడుకోండి.

● గుంటూరు, ప్రకాశం, పల్నాడు జిల్లాలకు విడుదలైన సాగర్ జలాలు



పల్నాడు ఇంఛార్జ్ శుభ తెలంగాణ :చిలకలూరిపేట మంచినీటి చెరువును పరిశీలించిన నాగార్జున సాగర్ కుడి కాలువ అధికారులు ఎస్ఈ దర్సిగుంట వరలక్ష్మి, ఈఈ రేపూడి మల్లిఖార్జునరావు. డీఈఈ మూకిరి ఉమా శంకర్, ఏఈ బొంగు శ్రీనివాసరావు. పరిశీలించారు. మనకు కేటాయించిన 5 టీఎంసీ ల నీటిని మూడు జిల్లాల లోని మంచినీటి చెరువులకు పంపిణీ జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులకి సూచనలు జనవరి వరకు ఈ సాగర్ జలాలను పొదుపుగా ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు. కృష్ణా నదిలో నీటి లభ్యత తక్కువ ఉన్న దృష్ట్యా కృష్ణ రివర్ మేనేజ్ మెంట్ బోర్డ్ ఆదేశాల మేరకు మరల జనవరిలో సాగర్ జలాలు నాగార్జునసాగర్ నుండి ఇవ్వవచ్చని అప్పటివరకు మంచినీటిని పొదుపుగా మరియు ప్రణాళికా బద్దంగా వాడుకోవాల్సిందిగా తగు జాగ్రత్తలు తెలియజేశారు.

# నిరుపేద మహిళకు నిత్యవసర సరుకులు పంపిణీ

**యర్రగొండపాలెం శుభ తెలంగాణ :** యర్రగొండపాలెం పట్టణంలోని ముస్లిం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో సేవా సైనికుడు హబీబ్ భాషను జ్ఞాప్తిక చేసుకుంటూ గురువారం నిరుపేద మహిళకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ హబీబ్ బాషా ఒక సేవా సైనికుడు, మంచి వ్యక్తి, మంచి స్నేహితుడని ప్రమాదవశాత్తు మరణించి భౌతికంగా దూరమై సంవత్సరం అవడంతో నేటికి అతనితో గడిపిన జ్ఞాపకాలు,చేసిన సేవా కార్యక్రమాలను తలుచుకుంటూనే ఉంటామన్నారు. అతని మంచితనం, సేవా దృక్పథం సమాజంలో అందరికీ ఆదర్శంగా ఉండాలని అతని ఆత్మకు శాంతి చేకూరాలని హబీబ్ ను గుర్తు చేసుకుంటూ నిరుపేద మహిళకు నిత్యవసర సరుకులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో షేక్ చోటు, షేక్ షరీఫ్, షేక్ షరీఫ్(టి.వి), తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో నీటి సమస్యను పరిష్కరించాలి

ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్

**యర్రగొండపాలెం ఇంచార్జి: శుభ తెలంగాణ :**యర్రగొండపాలెంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు తమ తమ శాఖల పరిధిలో ప్రభుత్వం అమలుచేస్తున్న పలు సంక్షేమ పథకాలు గ్రామాలలో త్రాగునీరు,పారిశుద్ధ్య నిర్వహణ గురించి ప్రజలకు అందిస్తున్న తీరును వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరించే దిశగా పని చేయాలని అన్నారు. జడ్పిటిసి చేదురి విజయభాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు.వైస్ ఎంపీపీ మందుల అదిశేషు మాట్లాడుతూ మండలంలో కొన్ని రైతు భరోసా కేంద్రాలలో విలేజీ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఈ క్రాప్,ఇన్సూరెన్స్,పంట నష్టం,రైతు భరోసా వంటి కార్యక్రమాలలో రైతులకు కనీస సమాచారం అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు సాగుజేస్తు ప్రకృతి అనుకూలించక వర్షాలు లేక నీటి వసతి లేక నష్టపోతున్న రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ గురించి గ్రామాలలో అవగాహన కల్పించలని కోరారు.ఈ కార్యక్రమంలోమండల కో ఆప్షన్ మెంబెర్ సన్నెపొగు విజయకుమార్,ఎంపిడివో నాగేశ్వర్ ప్రసాద్,ఎంఈఓ అంజనేయులు, ఎంఈఓ 2 మల్లు నాయక్,డిటి ఉప్పలపాటి విజయ్ భాస్కర్,ఏపీవోలు నాగేశ్వరరావు,శైలజ,ఏపియం కృపమ్మ,సర్పంచులు అరుణబాయ్,సుబ్బారెడ్డి,వెంకటేశ్వరరెడ్డి,పద్మజ,శ్రీశైలపతి నాయుడు, పంచాయతీ కార్యదర్శిలు రాజశేఖర్ రెడ్డి,రమేష్ రెడ్డి,ఎలాక శ్రీను,రామసుబ్బయ్య,రామారావు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిని కలిసిన ఎంపీపీ సౌజన్య



**శుభ తెలంగాణ :**టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని గీసుకొండ ఎంపీపీ భీమ గాని సౌజన్య బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు సేవలు అందించడం అభినందనీయం





**వృద్ధులకు సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత**

**సాయి యాదాద్రి సేవ వృద్ధాశ్రమంలో కిచెన్ రూమ్, డార్మెంటరీ, డైనింగ్ హాల్ ,సెక్యూరిటీ రూముల ప్రారంభం.**

**రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు, రిటైర్డ్ ఐఏఎస్ అజయ్ మిశ్రా**

**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**ప్రాచీన సంపద వృద్ధులని.. వారిని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని.. అందుకోసం వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేసి సేవలందించడం అభినందనీయమని రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, రిటైర్డ్ ఐఏఎస్ అజయ్ మిశ్రా అన్నారు. చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామపంచాయతీ పరిధిలోని సాయి యాదాద్రి సేవ వృద్ధాశ్రమంలో నూతనంగా నిర్మించిన కిచెన్, డార్మెంటరీ, డైనింగ్ హాల్, సెక్యూరిటీ రూమ్ లను గురువారం రెడ్ క్రాస్ సభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆశ్రమానికి భూమిని ఉచితంగా అందజేసిన దాతలు మేరెడ్డి సత్యనారాయణరెడ్డి - జానకమ్మ లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సాయి యాదాద్రి సేవ వృద్ధాశ్రమం అధ్యక్షుడు దెబ్బటి అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అజయ్ మిశ్రా మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో వృద్ధాశ్రమాన్ని స్థాపించి అనాధ వృద్ధులకు సేవలందించడం అభినందనీయమని కొనియాడారు. మానవసేవయే మాధవసేవ అని పేర్కొన్నారు. నిస్వార్థ సేవలతోనే ఎనలేని కీర్తి ప్రతిష్టలు లభిస్తాయన్నారు. మానవతా దృక్పథంతో సేవలు చేసినప్పుడే పుణ్య ప్రాప్తి కలుగుతుందన్నారు. ఆశ్రమానికి తన వంతు సహాయ సహకారాలను తప్పకుండా అందిస్తానన్నారు. అనంతరం ఆశ్రమానికి వివిధ రకాలుగా సేవలు అందించిన పలువురిని శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద కొండూరు గ్రామ సర్పంచ్ కాయితీ రమేష్ గౌడ్, ఎంపీటీసీ బద్దం కొండల్ రెడ్డి, డైరెక్టర్ జనరల్ అధికారి కే రాంచంద్, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే మదన్ మోహన్ రావు, లా కళాశాల ప్రిన్సిపాల్ షేక్ షంషుద్దీన్, రిటైర్డ్ శాస్త్రవేత్త డాక్టర్ జి నాగేశ్వరరావు, రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి, రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ సి గోవర్ధన్, మాతా పితా ఆశ్రమ అధ్యక్షుడు ఆదినారాయణ, సలహాదారుడు భాస్కరరావు, రెడ్ క్రాస్ సొసైటీ మండల అధ్యక్షుడు ఢిల్లీ శంకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు దాసోజు బిక్షమాచారి, ప్రధాన కార్యదర్శి ఢిల్లీ మాధవరెడ్డి, జిల్లా సొసైటీ సభ్యుడు మంచికంటి రమేష్ గుప్త, కైరంకొండ వెంకట నరసయ్య, ఆశ్రమ అధ్యక్షుడు దెబ్బటి అశోక్, ప్రధాన కార్యదర్శి ఆర్గనైజింగ్ సెక్రటరీ మహేష్, విద్యాసాగర్ రెడ్డి, శశాంక్ కుమార్, రాజేంద్రప్రసాద్, ఎస్ ఎస్ జి విఠల్, యశ్వంత్ కుమార్, అప్పలరాజు, రాజశేఖర్, హనుమాన్, రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోనికి భారీగా చేరికలు,ఖాళీ అవుతున్న కారు...

శుభ తెలంగాణ :పాలకుర్తి నియోజకవర్గం పాలకుర్తి మండలం వల్మిడి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సుమారు 30 మంది పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ఝాన్సీ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రయ్య, ఉపాధ్యక్షులు సోమనారాయణ, మాజీ సర్పంచ్ రాములు, తెలంగాణ ఉద్యమకారుడు ఎల్లయ్య, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజు, కార్యదర్శి నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మల్లేష్, దేవేందర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



**వలిగొండ శుభ తెలంగాణ :** కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు మరియు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వలిగొండ మల్లేపల్లి కి చెందిన వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు సుమారుగా 30 మంది భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. సందర్భంగా పార్టీలో చేరినవారు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు పల్లెర్ల సహదేవ్ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి పడమటి కిషన్ పల్లెర్ల నవీన్ గట్టు శివ గొల్ల రిషి పల్లెర్ల మనోజ్ రాకేష్ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎమ్మె లింగస్వామి ప్రధాన కార్యదర్శి దొంతరబోయిన నరేష్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎడవెల్లి శాంతికుమార్ పల్లెర్ల రామచంద్రు బుంగమట్ల సుధాకర్ బల్గూరి నరేష్ రెడ్డి మన్నెం ప్రకాశ్ రెడ్డి, సుధాకర్, ఈతాప నరసింహ యార శ్రీశైలం, మహమ్మద్ అఫ్రోజ్, పోలేపాక బిక్షపతి, పోలేపాక సత్యనారాయణ భరణి నరసింహ, పల్లెర్ల బిక్షపతి, రమేష్ రణదేవ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com